# బ్రతుకు తెరువు!

రచన :
శ్రీ జి. జగన్నాథ రావు (శ్రీపద్మ)

"ఆ పిక్చర్లో హీరోకి స్నేహితుణ్ణి నేను. వాడికి నాటకాల పిచ్చిమహా జాస్తీ! ఓ రోజు పాన్ షాప్ దగ్గర కొంతమందినికూడ గొట్టుకుని, నాటకాల గురించే ఏదో లెక్చర్ దంచేస్తుంటాడు. అప్పుడే అక్కడకు చేరిన నేను—"ఏంరా రవి! నీకు వేరే పనేమీ వుండదేమిట్రా? అస్తమానూ, నటనా, నాటకాలూ అని వాగుతుంటావ్" అంటాను. అప్పుడు వాడు—

"అందులో వున్న మెరిట్ నీకేం తెలుసోయ్! మన సమాజంలో. ఆ మాటకొస్తే మన దేశంలో నటుడికి వున్నంత పేరు ప్రఖ్యాతు లెవరికి వున్నాయ్. అంత పేరు సంపాయించుకోవాలంటే ముందుజన్మలో పుణ్యం చేసుకు పుట్టాలి" అంటాడు.

"ఆఁ! పుణ్యమూ, పురుషార్థమూనూ, నటుడన్నవాడు మనిషి కాడా? దేవుడందర్నీ ఒకేలాగున సృష్టించాడు. 'కోటి విద్యలూ కూటికొరకే' అన్న సామెత మర్చిపోకురాబాయ్"

"నీదో మట్ట వేధాంతంరా బాబు! నీతో వాదించశేం" అని అక్కణ్ణుంచి వాడు నిష్క్రమిస్తాడు.

అంతటితో నేనాపిక్చర్లో పోషించిన చిన్న పాత్ర ముగుస్తుంది.

ప్రియ విద్యార్థులారా! మనిషి ఎన్ని చేసినా ఎన్ని నాటకాలు వేసినా, అవి భాషి జీవితానికెంతో దగ్గరవుతాయి, పొట్టగడవటంకోసం మనిషి ఏమైనా చేస్తాడు, ఎంతకైనా తెగిస్తాడు, డబ్బుకోసం గడ్డి తినేవాళ్ళు కొందరయితే, ఆ డబ్బులేక పదార్థం లేకపోయినా గుట్టుగా బ్రతికేవాళ్ళు కొందరు.

బ్రతుకు తెరువులో ఎటూ రాజీ పడలేక దొంగలుగా మారినవాళ్ళు మరి కొందరున్నారు. ఇదీ మన సమాజ పరిస్థితి, ఇప్పుడు మన సమాజంలో దేనికి ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వబడుతుంది?—మంచా?—చెడా?—మంచికి మనవాళ్ళెప్పుడూ ప్రాధాన్యత నివ్వలేదు. చెడుగా ప్రవర్తించినవాడే మన సమాజంలో బ్రతికి బట్టగట్ట గలుగుతున్నాడు.

ఇక మంచి అంటారా! ఇప్పుడు కాకపోయిన ఒహప్పుడుకి మంచే గెలుస్తుంది. నేటి మన సమాజంలో ఎన్నో జరుగుతున్నాయి వింతలు. ప్రతి వింత వెనుకా తరచిచూస్తే ఓ గూడార్థం వుంది. అట్లాగే అన్యాయం వెనుకకూడా! అన్యాయాలు ఇట్లా ఎందుకు జరుగుతున్నది. దీనికీలకం ఎక్కడుంది? అని ఆలోచించాలి మనం.

కాబట్టి, విద్యార్థులారా! ముందుముందు ప్రగతి పథంలో వెలుగొందవలసిన మీరు ఇట్లాటినగ్న సత్యాల్ని తెలుసుకుని మసలండి! "స్ట్రైవ్ యువర్ సెల్ఫ్ టు లివ్ హానెస్ట్లీ..."

నిట్టూర్చాడు ప్రకాశం. నుదటపట్టిన చెమటను హేండుకర్చిఫ్తో తుడుచుకుని మళ్ళీ ప్రారంభించాడు—

"అసలు నేనెవర్నో మీ అందరకూ అర్థమయ్యే వుండొచ్చు కొంతవరకూ, అసలు విషయం సూటిగా అర్థమయ్యేట్లు వివరిస్తాను. నేను మద్రాసులో స్థిరపడి ఆరు మాసాలయ్యింది. గడచిన ఈ ఆరు మాసాల్లోనూ చాలామంది డైరెక్టర్లను కలుసుకున్నాను. కొంతమంది నన్ను చూసి, చిన్న చిన్న గెస్టు పాత్రలు సృష్టించి నాచేత వేయించటానికి సిద్ధమయ్యారు. ముందు ఇట్లాటి చిన్నచిన్న పాత్రలు పోషించి, ప్రేక్షకులను ఆకట్టుకునేలా చేస్తేనే, పెద్ద నటుడుగా రాణించవచ్చునుద్దేశ్యంతో, వచ్చిన అవకాశాన్ని జారవిడుచుకోకుండా ఇప్పుడు మీకు చెప్పిన పిక్చర్లో ఆ చిన్న పాత్ర పోషించాను. అది చూసి మిగతా డైరెక్టర్లు నన్ను తెగపొగిడారు. "ముందుముందు బాగా కృషి చేస్తే వృద్ధిలోకి వస్తావు!" అది విన్న నేను తన్మయత్వంలో తేలిపోయి తెగవుక్కిరి బిక్కిరయిపోయాను. నా ఆనందానికి అవధుల్లేకుండా పోయినవి. సినిమా నటున్నయిపోతున్నావే. అందులో ఈ రోజుల్లో సినీ జీవితానికి వున్న విలువ దేనికి వుంది.

అందులో మన ఆంధ్ర ప్రజలు వట్టి వెర్రివాళ్ళు! ఒహడోహ పార్టీ, అంటే, ఇంకో వాడింకో పార్టీ. విడుదలయిన ప్రతి సినిమా చూడకపోతే మనవాళ్ళకు తలకోసేసినట్లుంటుంది.

బనియన్ల తయారింపులో మా ప్రత్యేక తయారింపులు
★ గాయత్రి ఫైన్ - సరైన కొలత
★ విస్సా ఫైన్ - సరైన కొలత
★ T.N.H స్పెషల్ - సరైన కొలత
★ హాంక్ కాంగ్ - (రీసైజు)
★ నైలాన్ బనియన్లు (రీసైజు)
తయారించువారు:
ది నంజప్ప హొజయిసరీస్ తిరుపూరు_2

తరువాత నాలుగు చిత్రాల్లో సహాయ భూమికలు పోషించటానికి ఒప్పుకున్నాను. షూటింగ్‌ల వ్యవధి చాలా వుండటంతో ఓ సీనియర్ డైరెక్టర్ దగ్గర క్రమ శిక్షణ పొందసాగాను.

ఇంతలో విశాఖపట్టణంనుంచి నా మిత్రుడొకడు వుత్తరం రాసాడు. నేను నటించిన సినిమా చూసాట్ట, ఎంతో ఆనందపడిపోయి, నన్నభిమానిస్తూ చాటంత భారతం రాసాడు. వీలు చూసుకుని ఓసారి రమ్మనమని మరిమరీ రాసాడు. 'నువ్వు తప్పక వస్తావని నా నమ్మకం! అది చూసిన మొహం ప్రవిస్ఫారింది. నాకు ప్రాణ మిత్రుడు వాడొక్కడే. అన్నట్లు చెప్పటం మరిచాను! నాకు నా అన్నవాళ్ళెవ్వరూ లేరు. గాలిలో పుట్టి గాలిలో పెరిగినవాణ్ణి. 'మావాడు' అన్నవాడు యీ మిత్రుడొకడే. డైరెక్టర్ గారిదగ్గర నా క్రమశిక్షణ పూర్తికాగానే వెళ్ళి చూసివద్దామని నిర్ణయించుకున్నాను. మళ్ళీ షూటింగ్‌లు ప్రారంభమయితే కాళీ వుండదుకూడా!

మిత్రుడుదగ్గరనుంచి వుత్తరం వచ్చి వారంరోజులు సుమారుకావస్తోంది. నేను వస్తున్నట్లు ఓ వుత్తరం. పోస్టుచేసి రెండు రోజుల తరువాత బయలుదేరాను విశాఖకు.

చల్లగాలి కిటికీగూండా కంపార్టుమెంటులోకి ప్రవేశించి, మనిషిని అమాంతం మత్తులోకి, దించినట్లుగా చేస్తోంది. అది ఫస్టుక్లాసు కంపార్టుమెంటు.

(సశేషం)



విజయా ప్రొడక్షన్స్‌వారి
"శ్రీ రాజేశ్వరీ విలాస్ కాఫీ క్లబ్"
చిత్రంలో జయప్రద.